జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం



## మహబూబ్‌నగర్

నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట





శనివారం, ఫిబ్రవరి 28, 2026 పేజీలు: 7

### గ్రామ ప్రతిష్టను కాపాడుతూనే సర్పంచులు పాలన

# కొనసాగించాలి

- మౌలిక సదుపాయాల కల్పనలో సర్పంచులే సుప్రీంలు
- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్ కర్నూల్ : ఫిబ్రవరి 27ప్రజా జ్యోతి** పంచాయతీ పరిధిలోని గ్రామాల అభ్యున్నతి, సమస్యల పరిష్కారం,గ్రామ ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పన వంటి ప్రధాన నిర్ణయాలలో సర్పంచ్‌లే సుప్రీంగా వ్యవహరించాలని,గ్రామఅభివృద్ధి కార్యక్రమాల్లో సర్పంచ్‌లు ముందుండి నాయకత్వం వహించాలని గ్రామాల అభివృద్ధితో పాటు గ్రామ ప్రతిష్టను పెంచేలా పనిచేయాలని,ప్రజలకు మెరుగైన సేవలు అందించడం ద్వారా తమ వ్యక్తిగత గౌరవాన్ని పెంపొం దించుకోవాలని నూతన సర్పంచ్‌లకు జిల్లా కలెక్టర్ బాదావత్‌దిశానిర్దేశం చేశారు.శుక్రవారం అచ్చంపేట డివిజన్ పరిధిలోని 137 గ్రామాలకు చెందిన నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లకు జిల్లా కేంద్రంలోని ఐడిఓసి ప్రధాన సమావేశ భవనంలో నిర్వహించిన 3వ,విడత శిక్షణా తరగతులను కలెక్టర్ బాదావత్ సంతోష్ ప్రారంభించారు.

- మిగతా 2లో..

### 'అర్రైవ్ అలైవ్' కార్యక్రమానికి

# విశేష స్పందన

- విద్యార్థుల్లో రోడ్డు భద్రతపై చైతన్యం
- ఒక నిర్లక్ష్యం రెండు కుటుంబాలను దెబ్బతీస్తుంది
- జాగ్రత్తలే ప్రాణ రక్షణ
- మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ డి. జానకి

2 లో



### నూతన కన్వెన్షన్ హాల్‌ను ప్రారంభించిన

# అడిషనల్ డీజీపీ



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఫిబ్రవరి 27:** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం పదవ బెటాలియన్ లో ఆధునిక సౌకర్యాలతో నిర్మించినటువంటి నూతన కన్వెన్షన్ హాల్ ను తెలంగాణ డిజిపిసంజయ్ కుమార్ జైన్ ఐపీఎస్ ఘనంగా ప్రారంభించారు. అదేవిధంగా కొత్తగా నిర్మించిన స్కూల్ వేదిక మరియు టెన్నిస్ కోర్టును కూడా ప్రారంభించారు. త్వరలో నిర్మించబోయే 30 షాపింగ్ కాంప్లెక్స్‌కు భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా బెటాలియన్ సిబ్బందితో

- మిగతా 2లో..



### కుమ్మెర ఘటనలో పసిబిడ్డ మృతి ఘటన

# దురదృష్టకరం

- ఘటనకు బాధ్యులైన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదు
- పసిపాప మరణాన్ని రాజకీయంగా ఉపయోగించుకోవడం తగదు
- ఘటనపై నిజ నిర్ధారణ కోసం ప్రత్యేక బృందం
- ఎంపీ డాక్టర్ మల్లు రవి

- మిగతా 2లో..



**నాగర్ కర్నూల్ : ఫిబ్రవరి 27 ప్రజా జ్యోతి**

కుమ్మెర ఘటనలో రెండు నెలల పసిపాప మరణం దురదుష్టకరమని నాగర్ కర్నూల్ ఎం పి డాక్టర్. మల్లు రవి అన్నారు.శుక్రవారం కుమ్మెర గ్రామ పెద్దలు,యువకులు,మహిళలతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎం.పి మల్లు రవి మాట్లాడుతూ సంఘటనపై పూర్తి వివరాలను సేకరించి బాదితులకు న్యాయం చెస్తామని పసి పాప మరణాన్ని రాజకీయంగా వాడుకోవడం దురదృష్టకరమని,ఘటనకు బాధ్యయులైన వారిని వదలిపెట్టే సమస్య

## గ్రామ ప్రతిష్టను కాపాడుతూనే సర్పంచులు పాలన

# కొనసాగించాలి



ఈ సందర్భంగా కలెక్టర్మాట్లాడుతూ భారత రాజ్యాంగం దేశస్థాయిలో ప్రధానమంత్రి,రాష్ట్రస్థాయిలో ముఖ్యమంత్రి, జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్ లకు ఏలాంటి బాధ్యతలు ఉంటాయో,ఆవిధంగా బాధ్యతతో గ్రామ స్థాయిలో సర్పంచులను నేరుగా ప్రజలే ఎన్నుకునే విధంగా రాజ్యాంగం ఈ అవకాశాలను కల్పించిందన్నారు.

గ్రామ ప్రజలకు మెరుగైన పాలన అందించేందుకు సర్పంచులు ఎలాంటి రాజకీయ పార్టీలకు తావు ఇవ్వకుండా తమ పరిపాలనను ప్రతి పేద ప్రజల అభ్యున్నతికి పాటుపడేలా ఉండాలని,సర్పంచుల స్థాయిలో వచ్చే గౌరవం మర్యాదలతో వ్యక్తిగత రాజకీయం అభ్యున్నతికి దోహదప డతాయని కలెక్టర్ తెలిపారు.మహిళా సర్పంచుల స్థానాల్లో కుటుంబ జోక్యం లేకుండా మహిళా సర్పంచులు నాయకత్వ పటిమలను పెంపొందించుకోవాలని అన్నారు.తాగునీరు,పారిశుద్ధ్యం,రహదారులు, విద్య,వైద్యం మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని,పాఠశాలలు,అంగన్వాడి కేంద్రాలను నిరంతరం పర్యవేక్షిస్తూ లోటుపాట్లు ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించేందుకు కృషి చేయాలని మార్గనిర్దేశం చేశారు.పాలనలో కుటుంబ సభ్యుల జోక్యానికి అవకాశం ఇవ్వకుండా,ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా పనిచేయాలని,గ్రామ పంచాయతీలకు వచ్చే నిధులను సమర్ధవంతంగా వినియోగిస్తూ సమన్వయంతో ముందుకు సాగాలని,ప్రజలతో మమేకమై పారదర్శకంగా పాలన సాగించాలని, గ్రామంలో ఉన్న పరిస్థితులపై పూర్తి అవగాహనఏర్పర్చుకుంటే సమస్యలను పరిష్కరించేందుకు వీలుంటుందని,పన్నులు,ఇతర వనరుల ద్వారా ఆదాయ వనరులపై దృష్టిని కేంద్రీకరించాలని, ఆదాయం సమకూరితే ప్రజోపయోగ పనులను చేపట్టి మౌలిక సదుపాయాలను మరింతగా మెరుగుపర్చుకోవచ్చున్నారు.వినూత్న ఆలోచనల తో పల్లెల ప్రగతికి పాటుపడుతూ మంచి గుర్తింపు పొందాలని,నిధులను,విధులను సక్రమంగావినియోగిస్తూ అందరి సమన్వయంతో గ్రామాల సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా పనిచేయాలన్నారు.

ప్రజల అవసరాలను గుర్తిస్తూ సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో సమర్ధవంతంగా అమలుచేయాల్సిన గురుతర బాధ్యత సర్పంచుల పై ఉందని కలెక్టర్ సూచించారు.3 విడతలో అచ్చంపేట,అమ్రాబాద్, ఉప్పునుంతల,బల్మూర్,లింగాల మరియు పదర మండలాలకు చెందిన 137 మంది సర్పంచ్లకు ఐదు రోజులపాటు శిక్షణ అందించనున్నట్లు తెలిపారు.పంచాయతీరాజ్ చట్టం,గ్రామాభివృద్ధి కార్యక్రమాల అమలు విధానం,ఆర్థిక నిర్వహణ, సామాజిక బాధ్యతలు,పారదర్శక పాలన వంటి అంశాలపై అవగాహన కల్పించనున్నట్లు జిల్లా పంచాయతీ అధికారి శ్రీరాములు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అమరేందర్, దేవ సహాయం,డిప్యూటీ సీఈఓ గోపాల్ నాయక్, డి.ఎల్.పి.ఓలు,ఎంపీడీవోలు,నూతన సర్పంచులు మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నూతన కన్వెన్షన్ హాల్‌ను ప్రారంభించిన

# అడిషనల్ డీజీపీ

సమావేశమై, ఈ సదుపాయాలు సిబ్బంది సంక్షేమం వారి కుటుంబ సభ్యుల సౌకర్యాలు మరియు బెటాలియన్ సమగ్ర అభివృద్ధికి ఎంతగానో దోహదపడతాయని వివరించారు.భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని బెటాలియన్ కమాండెంట్ ఎం.జయరాజు కి సూచనలు చేశారు.

తన ప్రసంగంలో అడిషనల్ డీజీపీ ఇటీవల జడ్చర్ల గొల్లపల్లి చెరువులో మునిగిన ఇద్దరు వ్యక్తుల మృతదేహాలను గుర్తించి వెలికితీసిన ఎస్‌డీఆర్ఎఫ్ బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. అదేవిధంగా,ఇటీవల నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర స్థానిక మరియు మున్సిపల్ ఎన్నికల్లో విజయవంతంగా విధులు నిర్వహించిన సిబ్బందిని ప్రశంసించారు.గోవా రాష్ట్రంలో జరిగిన పరేడ్‌లో పాల్గొని ప్రతిష్టాత్మకంగా పూర్తి చేసినందుకు మరియు బీహార్ రాష్ట్రంలో నిర్వహించిన సాధారణ ఎన్నికల్లో సమర్ధవంతంగా విధులు నిర్వహించినందుకు కూడా బెటాలియన్ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమానికి గద్వాల జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు హాజరై ప్రసంగించారు. నూతనంగా ప్రారంభించిన ఈ సౌకర్యాలు బెటాలియన్ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తాయని ఆయన తెలిపారు.

బెటాలియన్‌లో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై సంతృప్తి వ్యక్తం చేసిన అడిషనల్ డీజీపీ సంజయ్ కుమార్ జైన్ కమాండెంట్ ఎం. జయరాజు మరియు సిబ్బందిని అభినందించారు.ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేశారు.

ఈ సందర్భంగా అసిస్టెంట్ కమాండెంట్లు శ్రీ నరేందర్ రెడ్డి మరియు పాణి కి ఉత్కృష్ట సేవ పథకాలు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్లు నరసింహారాజు,ఆర్పి సింగ్,ధర్మారావు,రాజేశం, రాజు తదితర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.




## 'అరైవ్ అలైవ్' కార్యక్రమానికి


# విశేష స్పందన




మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 27 ( ప్రజా జ్యోతి బ్యూరో )

రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో "అరైవ్ అలైవ్" కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మహబూబ్‌నగర్ పట్టణంలోని ఏం.వి.ఎస్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ డి. జానకి హాజరై మాట్లాడారు. రోడ్డు భద్రత కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాకుండా ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ వినియోగం, డ్రంక్ అండ్ డ్రైవ్ నివారణ, ట్రిపుల్ రైడింగ్‌కు దూరంగా ఉండడం, రాష్ డ్రైవింగ్, ఓవర్ స్పీడ్ వంటి ప్రమాదకర అలవాట్ల వల్ల కలిగే అనర్థాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విద్యార్థులకు వివరించారు.ఇటీవల జిల్లాలో చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదాల విశ్లేషణను ఉదాహరణలతో వివరిస్తూ, చిన్న నిర్లక్ష్యం కూడా ప్రాణ నష్టానికి దారితీస్తుందని స్పష్టం చేశారు. ఒక ప్రమాదం వల్ల కేవలం బాధితుడు మాత్రమే కాదు, రెండు కుటుంబాలు తీవ్ర మానసిక, ఆర్థిక ఇబ్బందులకు గురవుతాయని తెలిపారు.యువతలో వాహనాలు నడపడం ఉత్సాహంగా అనిపించినా, భద్రతా చర్యలు తీసుకోకుండా డ్రైవింగ్ చేయడం ప్రమాదకరమని హెచ్చరించారు. మన ప్రాణాలే కాకుండా ఇతరుల ప్రాణాలు కూడా విలువైనవని గుర్తుంచుకోవాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటిస్తేనే ప్రమాదాలకు చెక్ పెట్టవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కే. పద్మావతి, ఉమెన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, మహబూబ్‌నగర్ రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్, అధ్యాపకులు, పోలీసు సిబ్బంది మరియు విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## కుమ్మెర ఘటనలో పసిబిడ్డ మృతి ఘటన దురదృష్టకరం



లేదని మల్లు రవి అన్నారు.ఈ సమావేశంలో జాతీయ ఆదివాసి కాంగ్రెస్ చైర్మన్,ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్, టీటీపీసీసీ ఉపాధ్యక్షులు,డీసీసీ అధ్యక్షులుఎమ్మెల్యే డాక్టర్.చిక్కుడు వంశీకృష్ణ,నాగర్కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి,షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లాకోత్వాల్,డీసీసీబీ బ్యాంక్ చైర్మన్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్ రెడ్డి,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేందర్,నాగర్కర్నూల్,అచ్చంపేట మున్సిపల్ చైర్మన్లు,మార్కెట్ కమిటీ చైర్మన్లు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# చెంచు పెంటల్లో ఇందిరమ్మ గృహాలు మంజూరు

**–చెంచుపెంటలో ఇంటింటి సర్వే ను సమర్థవంతంగా పూర్తి చేయాలి**

**–జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**



**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**
చెంచు పెంటల్లో ఆదివాసీ చెంచులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లు, ప్రధానమంత్రి జనధన్ పథకంలో కేటాయించిన లబ్ధిదారుల ఇండ్లను, రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ స్వచ్ఛంద సంస్థ తో నిర్మాణాలను ఎంవోయూ కుదుర్చుకుని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ తన ఛాంబర్ లో ఐటీడీఏ, గృహ నిర్మాణా శాఖల అధికారులు, ఆర్ డి టి సంస్థ ప్రతినిధులతో కలెక్టర్ చెంచుల ఇండ్ల నిర్మాణాలు, చెంచు ప్రజల సమగ్ర సర్వే నిర్వహణపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చెంచు పెంటల్లో చెంచు ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసినప్పటికీ ఆర్థిక స్తోమత లేకపోవడంతో స్వయంగా ఇండ్లు నిర్మించుకోలేకపోతున్నందున అర్హులైన చెంచు ప్రజలకు ఇల్లు నిర్మించాలని ఉద్దేశంతో ఆర్డిటి సంస్థతో ఒప్పందం కుదుర్చుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇండ్ల నిర్మాణాలను రాష్ట్ర ప్రభుత్వ నిబంధనల మెరకే ఇందిరమ్మ ఇండ్లను వేగవంతం చేయాలని సంస్థ ప్రతినిధులకు సూచించారు.

ఒక్కో ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు చొప్పున నిర్మాణ సంస్థకు చెల్లింపులు నేరుగా లబ్ధిదారుల తో కాకుండా ఐటీడీఏ ద్వారా చెల్లించేలా అందుకు అవసరమైన ఎంవోయూను నిబంధనలను అనుసరిస్తూ ఆ మేరకు కుదుర్చుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

ఐదు జిల్లాల పరిధిలో లబ్ధిదారులైన చెంచులకు 1488 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని, నాగర్ కర్నూల్ జిల్లాలో 536 ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని ఆయా మంజూరైన ఇండ్లను నిర్మించి వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా ఐటీడీఏ పరిధిలోని 5 జిల్లాల పరిధిలో 2156 చెంచుపెంటల్లో నివసించే ప్రజల సమగ్ర సర్వేను నిర్వహించి అప్లోడ్ చేయాలని కలెక్టర్ ఆర్ డి టి సంస్థ ప్రతినిధులకు సూచించారు.

సర్వేలు 42 అంశాలను పరిగణనలోకి తీసుకుని క్షేత్రస్థాయిలో ప్రతి ఇంట్లో నివసించే ప్రజలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు అందే విధంగా ప్రతి ఒకరికి ఆధార్, రేషన్ కార్డు, జన్ మన్ కార్డ్, ఆయుష్మాన్ భారత్, కిసాన్ కార్డ్, తదితర అన్ని ప్రభుత్వ పథకాల కు సంబంధించిన కార్డులు ప్రతి ఒక్కరికి అందించేందుకు అనుగుణంగా రానున్న మాసం రోజుల్లో క్షేత్రస్థాయిలో సర్వేలు నిర్వహించి ప్రభుత్వ సైట్ లో అప్లోడ్ చేయాలని ఆర్డిటి సంస్థ ప్రతినిధులకు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా గృహ నిర్మాణ సంస్థ పిడి సంగప్ప, ఐటీడీఏ మేనేజర్ జాఫర్ హుస్సేన్, ఆర్డిటి సంస్థ హ్యాబిటేషన్ డైరెక్టర్ రాజశేఖర్ రెడ్డి, భవ్య నారాయణ, నాగరాజు, రామ్మోహన్, రాధ, తదితరులు పాల్గొన్నారు.

# ఆడజన్మ పుట్టడమే నేరమా

**–ఓ భరతమాత..... నువ్వు కూడా ఆడబిడ్డ వే కదా....**

**–మరి నిన్ను ఏ కులం అని అడగరే... కులం ఎక్కడ ఉన్నది భరతమాత.**



**కొల్లాపూర్ ఫిబ్రవరి 27 ప్రజా జ్యోతి**
కొల్లాపూర్ పట్టణ కేంద్రంలో ఉన్న ఎన్టీఆర్ చివరస్త దగ్గర ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ జేఏసీ ఆధ్వర్యంలో ఎనిమిది మంది నిందితులపైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టాలని ప్రభుత్వానికి నిరసనలు వ్యక్తం చేశారు, కొమ్మెర మల్లన్న స్వామి దర్శనానికి వెళ్లిన చాకలి కులానికి చెందిన మహిళ పసిబిడ్డ కు జరిగిన సంఘటన పైన శుక్రవారం రోజున బాధిత కుటుంబంలో చిన్నారికి మద్దతు తెలుపుతూ నిరసనగా కొల్లాపూర్ ఎన్టీఆర్ చివరస్త దగ్గర చనిపోయిన చిన్నారి ఫ్లెప్సి పట్టుకొని ఎస్సీ ఎస్టీ మైనార్టీ జేఏసీల నాయకులు నినాదాలు చేస్తూ నిరసనలు వ్యక్తం చేశారు. అందులో భాగంగా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జాతీయ నాయకులు మంద నరసింహ. బాబు జగజీవన్ రావు వ్యవస్థాపక కమిటీ అధ్యక్షుడు మరియు జిల్లా నాయకులు బోరెల్లి సంగేశీ మాదిగమాట్లాడుతూ ,నాగర్ కర్నూల్ మండలంలోని కుమ్మెర గ్రామంలో మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 15 నుంచి 20వ తారీకు వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహించారు. ఈ క్రమంలో బుధవారం కుమ్మెర గ్రామానికి చెందిన చిలికేశ్వరం చంద్రకళ, (భర్త లేట్ జంగయ్య ) వాళ్ళ అమ్మ మరో మహిళతో కలిసి దర్శనానికి వెళ్ళింది. ఈ క్రమంలో గుడిలో ఉన్న ఉంద్యాల శ్రీనివాస్ రెడ్డి అనే వ్యక్తి 100 రూపాయలు ఇస్తేనే గుడిలోనికి రావాలని డిమాండ్ చేశాడు. డబ్బులు ఎందుకు ఇవ్వాలని మహిళల ప్రశ్నించగా మీరు తక్కువ జాతి బోసిడి లలిలిజముండలు అంటూ వారిపై దుర్భాషలాడాడు. ఆ మహిళను వారి కుటుంబ సభ్యులను కిందికి త్రోసేశాడు. వారి చిన్న కుమారుడు ఏమైంది ఎందుకు కిందికి తోస్తున్నావు అని అడగగా అతనిని మరో నలుగురు కలిసి కింద పడేసి కొట్టి,కొబ్బరికాయల రాడ్ తీసుకొని పొడవడానికి ప్రయత్నించాడు. గణేష్ తప్పించుకోవడంతో గోడ తగిలి నంద్యాల శ్రీనివాస్ రెడ్డికి గాయాలయ్యాయి. గణేష్ మొబైల్ ఫోను, చంద్రకళ కమ్మలు, వెండి గాజులు తీసుకొని మీరు ఊరికి వస్తే చంపుతాము అని బెదిరించారు. దాడి సమయంలో గ్రామ సర్పంచ్ అక్కడే ఉండు మమ్మల్ని పట్టించుకోలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. చిన్న పాపను పక్కనపెట్టి మహిళలు వారి కాళ్లపై పడి వేడుకున్న కూడా కనికరం చూపలేదు. ఈ దాడిలో ఆ చిన్న పాపను యేసు మధు అనే వ్యక్తులు కాళ్లతో తన్నినారు. దింతో ఆ చిన్నారి శనివారం మృతి చెందింది. దాడి చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని నాగర్కర్నూల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇదిలా ఉండగా కుందేల శ్రీనివాస్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇద్దరు పురుషులు, ముగ్గురు మహిళలపై పోలీసులు కేసు నమోదు చేసినట్లు తెలిసింది. ఇంత దౌర్భాగ్యంతో ఈ సమాజంలో అంటరాని వర్గాలపై దాడులు చేస్తున్న అగ్రకులాస్తులకు ప్రభుత్వము తథాస్తు పలుకుతున్నందుకు మేము ఎమ్మార్పీఎస్ తద్వారంలో నుండి శుక్రవారం రోజు ఎన్టీఆర్ విగ్రహం నిరసనగా హంతకులను కఠినంగా శిక్షించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. గతంలో ఒక రెడ్డి మహిళపై జరిగిన సంఘటన సమాజానికి తెలిసిన విషయం ఒక రెడ్డి దిశ పై జరిగిన హంతకులను నెలరోజుల లోపలనే ఎన్కౌంటర్ చేశారు, మరి రెడ్డిదిశ కి ఒక న్యాయం. దళితులకు ఇంకొక న్యాయమా, పసికందు పైన జరిగిన సంఘటనను రాష్ట్ర నలుమూలల నుండి మహారథులు ప్రజా సంఘాల నాయకులు ప్రతిపక్ష పార్టీల నాయకులు జరిగిన సంఘటన స్థలానికి వచ్చి హంతకులను శిక్షించాలని రాష్ట్ర ప్రభుత్వానికి చెబుతుంటే చీమంతైన చలనం లేదని ఇంత మొండి వైఖరి ప్రభుత్వానికి నిర్లక్ష్యం ఎందుకు హంతకులను తప్పుదోవ పట్టిస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం పై ధ్వజమెత్తిన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జాతీయ నాయకులు మందనరసింహ . ఇప్పటికైనా దాడి చేసిన హంతకులను అరెస్టు చేసి బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి నిరసన పూర్వకంగా మద్దతు తెలుపుతూ. బాధితుల కుటుంబానికి న్యాయం చేకూర్చే అంతవరకు పోరాటం ఆగదని అదేవిధంగా

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ దండోరా అధ్వారములో రాష్ట్రవ్యాప్తంగా మా నాయకుడు పిలుపుమేరకు పెద్ద ఎత్తున నిరసనలు ర్యాలీలు రిలే నిరాహార దీక్షలు కూడా చేపడతామని రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మిగతా బయట ఉన్న నిందితుల పైన చర్య తీసుకుని ఎనిమిది మందిని శిక్షించాలని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల జేఏసీల రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాం. కార్యక్రమంలో. జగజీవన్ రావ్ వ్యవస్థాపక కమిటీ అధ్యక్షుడు బోరెల్లి సంగమయ్య ఎం ఆర్ పి ఎస్ జిల్లా నాయకుడు పుట్టపాక రాము, మేకల రాముడు. కలమంద శేఖర్, బహుజన సమాజ్ పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా కోశాధికారి బి దాస్. తెలంగాణ దళిత దండు కొల్లాపూర్ తాలూకా అధ్యక్షులు మల్లెల వెంకటస్వామి, కోళ్ల బాలస్వామి. చాకలి రవి, తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం నాయకులు చందన్ గౌడ్. కృష్ణయ్య గౌడ్, మల్లేశ్వరం గ్రామపంచాయతీ ఎనిమిదవ వార్డు నెంబర్ బంకల మూర్తి, కేశపాక మహేష్. ఎంఆర్పిఎస్ నాయకుడు శీలం వెంకటేష్. పసుపుల కురుమయ్య, పగడాల బాలకృష్ణ. రిటైర్మెంట్ ప్రభుత్వ ఉద్యోగి ఆది వసంత కుమార్, సురేష్. బంకల మహేష్, జిలకర కురుమయ్య. అమరగిరి చంటి, బొల్లారం మహేష్. తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన ఫ్లయింగ్ స్క్వాడ్

మల్దకల్ ఫిబ్రవరి 27(ప్రజా జ్యోతి):జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో భాగంగా శుక్రవారం మొదటి సంవత్సరం ఇంగ్లీష్ పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు సిఎస్ నరసింహులు,డిపార్ట్మెంటల్ అధికారి శేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,మొదటి సంవత్సరంలో ఇంగ్లీష్ పరీక్షకు గాను మొత్తం 158 విద్యార్థులు హాజరు కావలసి ఉండగా 156 మంది హాజరైనట్లు,ఇద్దరు గైర్హాజరు అయినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా పరీక్షా కేంద్రాన్ని ఫ్లయింగ్ స్క్వాడ్ పద్మ మేడమ్ బృందం పరిశీలించినట్లు తెలిపారు.

## ఆర్అండ్‌బి అధికారుల నిర్లక్ష్యం వల్లనే ప్రమాదాలు జరుగుతున్నాయి

**భారత రాష్ట్ర సమితి నాగర్ కర్నూల్ జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షులు డీకే మాదిగ.**



**కొల్లాపూర్ ఫిబ్రవరి 27 ప్రజా జ్యోతి**
పట్టణ పరిధిలో ఉన్న టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో రోడ్డుపై జరుగుతున్న ప్రమాదాల గురించి మాట్లాడుతున్న నగర్ కర్నూల్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు డీకే మాదిగ. కొల్లాపూర్ నియోజక వర్గంలో ప్రతి మండల కేంద్రశీ గ్రామాల్లో టర్నింగ్ పాయింట్లలో హెచ్చరిక సూచనలతో బోర్డులు లేకనే యాక్సిడెంట్లు జరిగే అవకాశాలు ఉన్నాయని డీకే మాదిగ వివరించారు. కొల్లాపూర్ మండల కేంద్రంలో గాని మరి వివిధ మండలాలకు సంబంధించిన గ్రామాల్లో గాని టూవీలర్స్ మరియు ఫోర్ వీలర్స్ వెహికల్ మీద వచ్చే వారిపై ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి కాబట్టి? ఈ ప్రమాదాలకు ఆర్ అండ్ బి అధికారులు నైతిక బాధ్యత వహించాలని నాగర్ కర్నూల్ జిల్లా డీకే మాదిగ ఒక ప్రకటనలో తెలిపారు. ఏదిఏమైనా ఆర్ అండ్ బి అధికారుల నిర్లక్ష్య కారణంగానే ఈ ప్రమాదాలు జరుగుతున్నందుకు, ఇప్పటికైనా అధికారులు మేల్కొని పుణ్యక్షేత్రాలకు వెళ్లే రహదారులు అనగా సోమశిల సింగోటం మరి ఈదమ్మ జాతరకు వెళ్లి రహదారుల వెంట ఉండే టర్నింగ్ పాయింట్లలో హెచ్చరికలతో కూడిన బోర్డులు ఏర్పాటు చేసి మళ్లీ ప్రమాదాలు పునరావతం కాకుండా చూసుకునే నైతిక బాధ్యత ఆర్ అండ్ బి అధికారులపై ఉందని డీకే మాదిగ సూచించారు. అయితే వాస్తవంగా కొల్లాపూర్ టౌన్ పరిధిలో గాని మండల పరిధిలో గాని గ్రామాల పరిధిలో గాని పెళ్లిళ్లకు పేరంటాలకు చావులకు పుట్టినరోజులకు పెద్ద పెద్ద ఫ్లెక్సీలు రోడ్లమీద పెట్టుకోవడానికి అనుమతులిస్తున్న వారిపై స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర ఎక్సైజ్ టూరిజం పర్యటక మంత్రి కఠిన చర్య తీసుకోవాలని డికే మాదిగ మంత్రి గారికి విజ్ఞప్తి చేశారు. పైన పేర్కొన్న ఫ్లెక్సీలుకున్న విలువ సామాన్య మానవులపై లేనందుకు వాళ్ల చావుకు కారణం అవుతున్న హెచ్చరిక బోర్డులు అవి టర్నింగ్ పాయింట్ రోడ్డు ల మీద లేనందుకు యాక్సిడెంట్లు జరుగుతున్నాయని వివరించారు. ఆర్ అండ్ బి అధికారులు వెంటనే స్పందించి! కొల్లాపూర్ నియోజక వర్గంలో ప్రతి టర్నింగ్ పాయింట్ల లో హెచ్చరికతో కూడిన బోర్డులను ఏర్పాటు చేయాలని బిఆర్ఎస్ పార్టీ నాగర్ కర్నూల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు డీకే మాదిగ ఆర్ అండ్ బి అధికారులను ప్రకటనలో పేర్కొన్నారు.

## ఖాజీపూర్ గ్రామంలో డ్రైనేజీలు శుభ్రం చేయిస్తున్న సర్పంచ్

మద్దూర్ మండల ప్రతినిది ప్రజాజ్యోతి ఫిబ్రవరి27:నారాయణపేట జిల్లా మద్దూర్ మండల పరిధిలోని ఖాజీపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ యం.సాయప్ప ఆధ్వర్యంలో డ్రైనేజీల శుభ్రపరిచే కార్యక్రమం చేపట్టారు. గ్రామంలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడం మరియు దోమల వ్యాప్తిని నివారించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. డ్రైనేజీలలో పేరుకుపోయిన చెత్త, మురుగు నీటిని తొలగించి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచే చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ యం.సాయప్ప మాట్లాడుతూ గ్రామ ప్రజలు కూడా తమ ఇళ్ల పరిసరాలను శుభ్రంగా ఉంచి పారిశుద్ధ్య కార్యక్రమాలకు సహకరించాలని కోరారు. గ్రామ అభివృద్ధి మరియు పరిశుభ్రత కోసం నిరంతరం కృషి చేస్తున్న సర్పంచ్‌కు గ్రామస్తులు అభినందనలు తెలిపారు.



# హెల్మెట్ ప్రాణ రక్షణకు కవచం:మద్దూరు ఎస్సై విజయ్ కుమార్

**మద్దూరు మండల ప్రతినిధి ప్రజాజ్యోతి ఫిబ్రవరి27:**
నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదాలను నివారించి ప్రాణ నష్టాలను తగ్గించాలనే లక్ష్యంతో తెలంగాణ పోలీసు శాఖ చేపట్టిన ఆర్ యు ఆల్ యు కార్యక్రమంలో భాగంగా మద్దూరు టౌన్‌లో ఎస్సై విజయ్ కుమార్ ఆధ్వర్యంలో వాహనదారులకు రోడ్డు భద్రతా నియమాలు మరియు హెల్మెట్ వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై విజయ్ కుమార్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా నాణ్యమైన హెల్మెట్ ధరించాలని సూచించారు.హెల్మెట్ ధరించడం వల్ల ప్రమాద సమయంలో తలకు తీవ్ర గాయాలు తగలకుండా ప్రాణాలను రక్షించుకోవచ్చని తెలిపారు. వాహనం వెనుక కూర్చునే వ్యక్తి కూడా హెల్మెట్ ధరించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు.అలాగే, అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, సెల్‌ఫోన్ ఉపయోగిస్తూ డ్రైవింగ్ చేయడం వంటి చర్యలు ప్రమాదాలకు ప్రధాన కారణమవుతున్నాయని హెచ్చరించారు.ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం ప్రతి వాహనదారుడి బాధ్యత అని స్పష్టం చేశారు.ప్రతి ఒక్కరూ తమ కుటుంబ సభ్యుల భద్రత దృష్ట్యా రోడ్డు భద్రతా నియమాలను పాటించి



సురక్షిత ప్రయాణాన్ని అలవాటు చేసుకోవాలని ఎస్సై విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, స్థానికులు మరియు వాహనదారులు పాల్గొన్నారు.

# నర్వలో కొనసాగుతున్న ముళ్ళ పొదల తొలగింపు

### ఏడవ వార్డులో జెసిబి సహాయంతో ముల్లపూదల తొలగిస్తున్న దృశ్యం
### సర్పంచ్ ఎన్నికల ముందు మాదిరెడ్డి జలంధర్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఈ కార్యక్రమం

**నర్వ ఫిబ్రవరి 27 ప్రజాజ్యోతి**
నారాయణపేట జిల్లా నర్వ మండల కేంద్రంలో 12వ రోజు కొనసాగుతున్న క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో భాగంగా ఇండ్ల మధ్యలో ఉన్న ముళ్లపొదల తొలగింపు కార్యక్రమం శనివారం ఏడవ వార్డులో వార్డు సభ్యురాలు సోని నరసింహులు, దగ్గరుండి తమ వార్డులో పాతబడిన ఇండ్లలో, కాళీ ప్రదేశాల్లో పేరుకపోయిన, ముళ్ళ పొదలను చెత్తాచెదారంలను, మాదిరెడ్డి జలంధర్ రెడ్డి సహకారంతో ఉచితంగా వచ్చిన జెసిపి తో ఆయా వాడల్లో ఉన్న ముళ్లపొదలను తొలగింపజేశారు, 15 రోజులుగా గ్రామంలో కొనసాగుతున్న ముళ్ళ పొదల తొలగింపు కార్యక్రమం, శనివారం ఏడవ వాడు పాత గిరిలో కొనసాగుతుంది, గ్రామంలో వాడల్లో అక్కడక్కడ ఎన్నో ఏళ్లుగా వేపుగా పెరిగి పందులకు విషపురుగులకు స్థావరాలుగా మారి ఉన్నటువంటి ముళ్ళ పొదలను, తొలగించడం వలన గ్రామ సర్పంచు హనుమంత రెడ్డకి, ఉపసర్పంచ్ దండు అజయ్ కి, పంచాయతీ కార్యదర్శి బుచ్చారెడ్డికి, గ్రామ పంచాయితీ పాలక సభ్యులందరికీ పాలక మండలికిసభ్యులందరికీ గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలిపారు



# కుమ్మెర ఘటనపై ఆగ్రహం

### చిన్నారి మృతికి సంతాపంగా ప్రజా సంఘాల కొవ్వొత్తుల ర్యాలీ.

వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్.నాగర్ కర్నూల్ జిల్లా తాడూర్ మండలం కుమ్మెర గ్రామ మల్లన్న జాతరలో 2నెలల చిన్నారి మృతికి సంతాపంగా వీపనగండ్ల మండల కేంద్రంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో క్రోవొత్తులతో ర్యాలీ నిర్వహించారు. కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం( కెవిపిఎస్)జిల్లా ప్రధానకార్యదర్శి రాధాకృష్ణ మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లా తాడూర్ మండల కుమ్మెర మల్లజాతరలో 2నెల చిన్నారి పాపకు దేవుని అశీసుల కోసం వెల్లిన రజక దళిత దంపతులు గుడిలోకి వెళ్ళగా తక్కువ కులం వారని అడ్డుకొని చిన్నారి పాప తల్లిదండ్రులపై అగ్రకుల రెడ్డి సామాజిక వర్గ సర్పంచ్, అతని అనుచరులు దాడి చేయడం, ఆ పెనుగులాటలో పాపను తన్నడంతో చనిపోవడం సమాజం తలదించుకునేలా ఉందని అన్నారు. కుల వివక్ష లేదని చెబుతున్న ప్రభుత్వాలకు ఈ ఘటన కనిపించడంలేదా అని ప్రశ్నించారు. దేశంలో ఏదో ఒక రూపంలో దళితులపై కులవివక్ష జరుగుతుందని,నేడు ఈ కుల వివక్ష రూపం మాల మాదిగలకే పరిమితం కాకుండా బిసి కులాలపై కూడా దాడి జరుగుతుందని,అగ్రవర్ణాలకు అడ్డుతిరిగితే కులవివక్ష ఎవరిని



వదలిపెట్టదని అగ్రవర్ణాలు నిరూపించాయని అన్నారు. ప్రభుత్వం కుమ్మెర ఘటన జరిగిన వారం కావస్తున్న పూర్తి స్థాయిలో నిందుతులను అరెస్టు చేయలేదని వెంటనే నిందితులను అరెస్టు చేసి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.కుమ్మెర ఘటనలో బాధితులకు న్యాయం జరిగే వరకు అభ్యుదయవాదులు, మేధావులు ముక్తకంఠంతో ప్రభుత్వాన్ని నిలదీసి, పాప కుటుంబానికి నైతిక మద్దతు ఇవ్వాలని అన్నారు. కార్యక్రమంలో కెవిపిఎస్ మండల కార్యదర్శి మురళీ, సిఐటియు నాయకులు ఆశన్న,వెంకటేష్ గౌడ్,రామన్ గౌడ్ ,గీత సంఘం నాయకులు వెంకన్నగౌడ్, కళాకారుడు కృషయ్య,రైతు సంఘం మండల నాయకులు ఈశ్వర్, శరత్ ఎస్ఎఫ్ఐ నాయకులు రామకృష్ణ, నవీన్, కెవిపిఎస్ కార్యకర్తల రఘు,రాము,శ్రీను, శివ తదితరులు పాల్గొన్నారు.

# విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్-వైస్ చైర్మన్లకు సన్మానం



**నాగర్ కర్నూల్ : ఫిబ్రవరి 27ప్రజా జ్యోతి**
నాగర్ కర్నూల్ విశ్రాంత ఉద్యోగుల ఆధ్వర్యంలోశుక్రవారం నాగర్ కర్నూల్ మున్సిపల్ చైర్మన్ తీగల సునీంద్ర,వైస్ చైర్మన్ బాదర రమేష్ లను శాలువాలతో సన్మానించారు.ఈ సందర్భంగా విశ్రాంత ఉద్యోగులు ప్రసంగిస్తూ చిన్న వయసులో నాగర్ కర్నూల్ మొదటి పౌరుడిగా ఎంపికైనందున వారి ఆధ్వర్యంలో రాబోయే ఐదు సంవత్సరాలు నాగర్కర్నూల్ మున్సిపాలిటీ చక్కటి అభివృద్ధి చెందుతుందని,యువకులైన చైర్మన్,వైస్ చైర్మన్లుతమ ఆధ్వర్యంలో మునిసిపాలిటీ అభివృద్ధిని పరుగులెత్తించి పట్టణ ప్రజల అన్నీ ఇబ్బందులనుసకాలంలో పరిష్కరించి రాష్ట్రంలోనే నెంబర్ వన్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలని అన్నారు.సంఘంప్రధాన కార్యదర్శి శ్రీధర్,కోశాధికారి వెంకట శెట్టి,మండల అధ్యక్షులు బుసిరెడ్డి సుధాకర్ రెడ్డి, కార్యదర్శి యుగంధర్ రెడ్డి,సంజీవ గౌడ్,పాండు, బాలస్వామి,రాములు,నరసయ్య,నారాయణరెడ్డి కృష్ణయ్య,కళాధర్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుడి పదవి విరమణలో విద్యార్థుల విన్యాసాలు



**కొల్లాపూర్ ఫిబ్రవరి 27 ప్రజా జ్యోతి**
కొల్లాపూర్ పట్టణ పరిధిలోని రాణి ఇందిరా దేవి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు గువ్వలి నిరంజన్ గురువారం రోజు పదవి విరమణ చేశారు. ఉపాధ్యాయ పదవి విరమణ భాగంలో ఆట పాట ప్రదర్శనలతో విద్యార్థులు చేసిన రేణుక ఎల్లమ్మ బతకమ్మ పాటలకు విద్యార్థులు చేసిన డ్యాన్సులు చూసి ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.కార్యక్రమంలో కొల్లాపూర్ మండల విద్యాధికారి.ఇమ్మానియేల్,విశ్రాంత డి ఈ ఓ రంగి నేనిపాపరావు ,ప్రధానోపాధ్యాయులు వనజ, బంగారు శృతి , నువ్వు శ్రీనివాసులు వేదాంతం మధుసూదన్ శర్మ గాలెన్న,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు

నాగర్ కర్నూల్ : ఫిబ్రవరి 27ప్రజా జ్యోతి
నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఎస్సీ బాలికల వసతి గృహంలో వసతి గృహ సంక్షేమాధికారి రాధ ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులకు పెద్ద ముద్దునూర్ వైధ్యాధికారి రాధ ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించి డాక్టర్. వాణి విద్యార్థులకు పరీక్షిలు చేసి అవసరమైన వారికి మందులను పంపిణి చెసారు.ఈ సందర్బంగా డాక్టర్. వాణిమాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యంపై శ్రద్ధ ఉంచి వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు.శిబిరంలో మహిళా ఆరోగ్య కార్యకర్త జి.జే.కవిత,మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ డాక్టర్ సాయిశ్రీ,ఆశ కార్యకర్తలు మానస,ఖమరున్నిసా,మహేశ్వరి,భాగ్యమ్మ,రేణుకపాల్గొన్నారు.





# చలో వరంగల్ ను విజయవంతం చేయాలి

**నాగర్ కర్నూల్ : ఫిబ్రవరి 27ప్రజా జ్యోతి**
తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ )రాష్ట్ర 4వ, మహాసభల సందర్భంగా నేడు (28 02 2026)శనివారం ఉ:10 గంటలకు వరంగల్ సి.కే.ఎంఆస్పత్రి నుండి శ్రీ రామా కళ్యాణ మండపం వరకు నిర్వహించె ర్యాలీని,అనంతరం జరుగు బహిరంగ సభకు నాగర్ కర్నూల్ జిల్లా నలుమూలల నుండి అన్ని ఆసుపత్రుల కార్మికులు పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలని ఏ.ఐ.టీ.యూ.సీ
జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్ పిలుపునిచ్చారు.

# తూముకుంట గ్రామంలో చైతన్య జ్యోతి.

## సీజన్ వ్యాధులు- మత్తు పదార్థాలపై పాటలతో ప్రజలు అవగాహన

### తెలంగాణ సాంస్కృతిక సారథి బృందం వినూత్న కార్యక్రమం.

వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్. మండల పరిధిలోని తూముకుంట గ్రామంలో పరిసరాల పరిశుభ్రత సీజన్ వ్యాధుల నివారణ మరియు మత్తుపదార్థాల దుష్పబలపై తెలంగాణ సాంస్కృతిక సారథి బృందం ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు పాటలు నాటికల రూపంలో ప్రజలకు సందేశం అందిస్తూ కళాకారులు చైతన్యం కల్పించారు ఈ సందర్భంగా టైఫాయిడ్ డెంగ్యూ మలేరియా వంటి ప్రాణాత్మక వ్యాధులు దోమల ద్వారా వ్యాపిస్తున్నాయని గ్రామ పరిసరాలను పరిశీలభంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని వివరించారు. అలాగే మత్తు పదార్థాలకు యువతతో పాటు పెద్దలు కూడా బానిసలవడం వల్ల కుటుంబాలు సమాజం త్రీవ నష్టాన్ని ఎదుర్కొంటున్నాయని తెలిపారు. డ్రగ్స్ కు అలవాటు పడుతున్న యువత భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని హెచ్చరిస్తూ యువత చైతన్యవంతంగా ముందుకు రావాలని కళాకారులు పిలుపునిచ్చారు. తాగుడుకు బానిసలైన కుటుంబాల దుస్థితిని హృదయాన్ని కదిలించే పాటల ద్వారా ప్రదర్శించి ప్రేక్షకులను ఆలోచింపజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి టీం లీడర్ ఎం సువర్ణ కళాకారులు శివలింగం ఎస్ శ్రీనివాసులు ఎస్ నరసింహ డి కృష్ణయ్య ఎం రాధా ఎం శ్రీదేవి గ్రామ ప్రజా ప్రతినిధులు గ్రామ పెద్దలు మహిళలు తదితరులు పాల్గొన్నారు



# జర్నలిస్టు నరసింహ కుటుంబానికి అండగా ఉంటాం

### – బీసీ జాక్ రాష్ట్ర నేత సారంగీ లక్ష్మీకాంత్ భరోసా



**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 27 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

ప్రముఖ జర్నలిస్టు దాసరి నరసింహ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని బీసీ జాక్ రాష్ట్ర నేత సారంగీ లక్ష్మీకాంత్ తెలిపారు. ప్రమాదం బారిన పడి కొద్ది నెలల క్రితం జర్నలిస్టు దాసరి నరసింహ మృతి చెందగా, అనారోగ్యంతో ఆయన సతీమణి దాసరి లలిత ఇటీవల హైదరాబాద్‌లో కన్నుమూశారు. వీరికి ముగ్గురు సంతానం ఉన్నారు. కుటుంబం ప్రస్తుతం ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోంది. నరసింహ స్వగ్రామమైన చౌదర్పల్లిలో నివాసయోగ్యంకాని పాత ఇల్లు మాత్రమే ఉండటంతో పరిస్థితి మరింత దయనీయంగా మారింది. విషయం తెలుసుకున్న సారంగీ లక్ష్మీకాంత్, ఇండియన్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ జాతీయ కమిటీ సభ్యుడు పసుపుల శ్రీనివాసులు చౌదర్పల్లి గ్రామానికి చేరుకుని దాసరి లలిత మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం సారంగీ లక్ష్మీకాంత్ మాట్లాడుతూ నరసింహ కుటుంబ పరిస్థితిని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి అన్ని విధాలుగా న్యాయం జరిగేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కుటుంబానికి సొంత ఇల్లు కల్పించే దిశగా ప్రయత్నిస్తానని, నరసింహ కుమార్తెకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు సహకరిస్తానని భరోసా ఇచ్చారు. జర్నలిస్టు కుటుంబానికి అండగా నిలవాలని, సామాజికంగా కూడా సహాయం అందించాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.

# మహబూబ్‌నగర్ ఫస్ట్ సేవలు భేష్

### – సెట్విన్ ఎండీ ఉపేందర్ రెడ్డి ప్రశంస

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 27 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మహబూబ్‌నగర్ ఫస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నైపుణ్య శిక్షణా కేంద్రం సేవలు ప్రశంసనీయంగా ఉన్నాయని సెట్విన్ మేనేజింగ్ డైరెక్టర్ ఉపేందర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం మహబూబ్‌నగర్ నగరంలోని మహబూబ్‌నగర్ ఫస్ట్ శిక్షణా కేంద్రాన్ని ఆయన సందర్శించి, అక్కడ జరుగుతున్న శిక్షణా కార్యక్రమాలను పరిశీలించారు. కేంద్రంలో అమలు చేస్తున్న వివిధ నైపుణ్యాభివృద్ధి కోర్సులు, శిక్షణా సదుపాయాలు, విద్యార్థుల హాజరు, పరీక్షల ఏర్పాట్లపై సమగ్రంగా సమీక్షించారు. శిక్షణ తరగతుల నిర్వహణ విధానంపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక చొరవతో ఈ శిక్షణా కార్యక్రమం విజయవంతంగా కొనసాగడం అభినందనీయమని అన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు



కల్పించే దిశగా ఇలాంటి శిక్షణా కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. అనంతరం రేపటి నుంచి ప్రారంభం కానున్న నాలుగో బ్యాచ్ పరీక్షల ఏర్పాట్లపై మహబూబ్‌నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్‌ను అడిగి వివరాలు తెలుసుకున్నారు. పరీక్షల నిర్వహణలో పారదర్శకత, క్రమశిక్షణ పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జీ నిజలింగప్ప, సెట్విన్ ఇంచార్జీ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచుల శిక్షణ ముగింపు

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతీ) ఫిబ్రవరి 27: అలంపూర్ నియోజకవర్గ గ్రామాల సర్పంచులకు ఐదు రోజులు సర్పంచుల గ్రామ అభివృద్ధి దిశగా శిక్షణ ఇవ్వగా శుక్రవారం పూర్తి కావడంతో పల్లెపాడు గ్రామ సర్పంచ్ మాల రమేష్ శిక్షణ పూర్తి ధృవపత్రము అందుకోవడం జరిగింది.

జోగుళాంబ గద్వాల జిల్లాలోని ఎర్రవల్లి మండల పదవ బెటాలియన్ సమీపంలో నూతనంగా ఎన్నికైనటువంటి సర్పంచులకు రెండవ విడతలో 5 రోజుల శిక్షణ శిబిరంలో భాగంగా శుక్రవారం చివరి రోజు సందర్భంగా జోగుళాంబ గద్వాల జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీ నర్సింగ రావు. జిల్లా పంచాయతీ అధికారి ఏ.శ్రీకాంత్ మానవపాడు మండల ఎంపీడీవో రాఘవ చేతుల మీదుగా సర్పంచ్ ధ్రువీకరణ పత్రం అందుకుంటున్న పల్లెపాడు సర్పంచ్ మాల రమేష్.సర్పంచుల శిక్షణ పూర్తి కావడంతో అడిషనల్ కలెక్టర్ చేతుల మీదుగా దృవపత్రం అందుకోవడంతో ఆయన సంతోషి వ్యక్తి పరచడం జరిగింది.సర్పంచ్ మాట్లాడుతూ,ఈ శిక్షణ మాకు చాలా విలువైనదిగా గ్రామాన్ని ఏ విధంగా సస్యశ్యామలంగా చేయాలి అనే అంశాలపై అధికారులు మాట్లాడడం జరిగింది కాబట్టి ఈ శిక్షణ చాలా విలువైనది శిక్షణలో చాలా నేర్చుకోవడం జరిగింది గ్రామానికి కూడా నా శాయశక్తులతో ప్రభుత్వ నుంచి వచ్చే నిధులతో గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తానని సర్పంచ్ మాట్లాడడం జరిగింది.



## పాఠశాల విద్యార్థులకు సైన్స్ ల్యాబ్ ఏర్పాటు





**నాగర్ కర్నూల్ : ఫిబ్రవరి 27ప్రజా జ్యోతి**

బిజినపల్లి మండల పరిధిలోని పాలెం గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు సైన్స్ పట్ల అవగాహన శాస్త్రీయ దృక్పథం పెంచడంలో భాగంగా సైన్స్ ల్యాబ్ ను ఏర్పాటు చేసారు.విద్యార్థులకు శాస్త్రీయ విజ్ఞానాన్ని త్వరితగతిగ చేరుటకు ఇది ఎంతో ఉపయోగపడుతుందని ప్రధానోపాధ్యాయులు సయ్యద్ మైనోద్దీన్ అన్నారు.కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు పూర్ణ చంద్రకళ,రాఘవేందర్,రాజు,వెంకట్ నర్సమ్మ,పాఠశాల విద్యార్థులుపాల్గొన్నారు.

## ఎస్.బి.ఐ ఆధ్వర్యంలో క్షయవ్యాధి నిర్ధారణ క్యాంపు



**నాగర్ కర్నూల్ :27 ఫిబ్రవరి ప్రజా జ్యోతి**

నాగర్ కర్నూల్ మున్సిపల్ పరిధిలోని ఎండబెట్ల కాలనీలో శుక్రవారం ఎస్.బి.ఐ భవిష్య భారత్ ఆధ్వర్యంలో క్షయ వ్యాధి నిర్ధారణ క్యాంపును నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ అర్జునయ్య,భవిష్య భారత్ డాక్టర్ దీప్తి,ఎం ఎల్ హెచ్ పి ఈ శ్రేష్ట,సూపర్ వైజర్లు శ్రవణ్‌కుమార్,ఏఎన్ఎం కవిత,ఆశా కార్యకర్తలు జ్యోతి, పద్మ,తదితరులు పాల్గొన్నారు.

## నర్వలో డ్రైనేజీ లేక అవస్థలు

**నర్వ ఫిబ్రవరి 27 ప్రజా జ్యోతి**

నారాయణపేట జిల్లా నర్వ మండల కేంద్రంలోని ప్రధాన రహదారి పక్కల డ్రైనేజీ లేకపోవడంతో ఇళ్ళ మధ్య నుండి వచ్చిన మురుగునీరు అంతా రోడ్డుపక్కల నిలిచి పోయి దుర్గంధం వెదజల్లడం వలన, తమ ఇండ్ల ముందరితమ ఇండ్ల ముందరి నిలిచిన మురుగు నీటిని ఆ ఇంటి యజమానులు చేతులతో ఎత్తిపోస్తు అవస్థలు పడుతున్నారు, అసలే జనాలతో రద్దీ ఉన్న ఈ ప్రాంతం టీపీజీవీబీ బ్యాంకు ముందర డ్రైనేజీ లేకపోవడంతో ఆ వాడ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామస్తులు ఆపోతున్నారు, పాలకులు తక్షణమే స్పందించి ఈ ఏరియా లో నిలుస్తున్న మురుగు నీటిని తొలగించేందుకు డ్రైనేజీల నిర్మించాలని గ్రామస్తులు కోరుతున్నారు



# పసి బిడ్డను హత్య చేసిన అగ్రకుల దురహంకారులను కఠినంగా శిక్షించాలి

## కెవిపిఎస్ మండల ప్రధాన కార్యదర్శి బత్తిని రాజు

## హంతకులందరిని తక్షణమే రిమాండ్ చేయాలి



**కొల్లాపూర్ ఫిబ్రవరి 27 ప్రజా జ్యోతి**

కొల్లాపూర్ మండల కేంద్రం కెవిపిఎస్ సంఘం భవనం ఆవరణలో కెవిపిఎస్ మండల ప్రధాన కార్యదర్శి బత్తిని రాజు మాట్లాడుతూ.నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో రెండు నెలల పసిబిడ్డను అత్యంత క్రూరంగా అమానవీయంగా కాలితో తన్ని హత్య చేసిన ఆ గ్రామ అగ్రకుల పెత్తందారులు శ్రీనివాస్ రెడ్డి మధుసూదన్ రెడ్డి సతీష్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి కన్నిరెడ్డి తుకారం రెడ్డి మరికొందరిపై ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టంతోపాటు హత్యా నేరం కింద కేసు నమోదు చేసి 8మంది హంతకులను 24 గంటల్లో తక్షణమే రిమాండ్ చేయాలని కేవిపిఎస్ మండల ప్రధాన కార్యదర్శి బత్తిని రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.8మందిహంతకులందర్నీ 24 గంటల లోపు తక్షణమే అరెస్టు చేసి కేసు నమోదు చేయాలని కోరారు,అగ్రకుల పెత్తందారుల ఆగడాలు నశించాలని నినాదాలు చేశారు. పండగలు ఉత్సవాలలో కులవివక్ష అగ్రకుల దురహంకారంతో ప్రజల మధ్య కులవిద్వేషాలు సృష్టించడం దేవుడి దగ్గర అందరూ సమానము కాదని అహంకారము ప్రదర్శించడంవల్ల ఈ ఘటన జరిగిందన్నారు, దేవుని దగ్గరికి వెళ్లడానికి 100 రూపాయలు ఫీజు ఎందుకు చెల్లించాలని ప్రశ్నించిన పాపానికి చెల్లిస్తాం కానీ రషీదు ఇవ్వండని అడిగినందుకు సుమారు మూడున్నర గంటలపాటు గణేష్ అనే రజక యువకుడిని చితక బాధారని చెప్పారు. తన భర్తను కొట్టవద్దని తన తమ్ముడిని కొట్టవద్దని గణేష్ అక్క కీర్తి భార్య మౌనిక ఎంతగా బ్రతిమిలాడిన కాళ్లు మొక్క డానికి ప్రయత్నం చేసిన కాళ్లతో తన్నారు తప్ప కనికరించలేదు రెండు నెలల పసిబిడ్డ ఉంది నా భర్తను కొట్టకండి చంపకండి అని వేడుకున్న చివరికి ఏమాత్రం కనికరం లేకుండా అమానవీయంగా మానవ మృగంలా రెండు నెలల పసిబిడ్డపై కూడా కాలితో తన్ని క్రూరంగా పసిబిడ్డను హత్య చేశారని చెప్పారు ఈ ఘటన సమాజం సిగ్గుతో తలదించుకునే విధంగా మానవత్వాన్ని మంటగలిపే విధంగా ఉందన్నారు సంఘటన ఈ నెల 18న జరిగితే పోలీసులు బాధితులే అగ్రకుల పెత్తందారులపైన దాడి చేసినట్లుగా బాధితులపై కేసులు నమోదు చేయడం సిగ్గుచేటు అన్నారు బాధితులను వెంటబడి వెంబడించి దాడి చేసి చెప్పరాని బూతులు తిట్టి కాలుతో తన్ని పసిబిడ్డను హత్య చేసిన హంతకులను మాత్రం పోలీసులు ఒక కంటకనిపెట్టారని చెప్పారు చట్టం ముందు అందరూ సమానులే అని చెప్పే పోలీసులు హంతకులకు న్యాయం బాధితులకు అన్యాయం చేసే విధంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు బాధితులకు న్యాయంచేసే క్రమంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. డిఎస్పీ శ్రీనివాస్ ముందు హంతకులపై కేసు నమోదు చేయాల్సి ఉండగా బాధితులపై కేసు పెట్టారని చెప్పారు. 8 మందిపై ఫిర్యాదు చేస్తే నలుగురిని మాత్రమే అరెస్టు చేశారని మిగతా వాళ్లను కాపాడేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయనే అనుమానాలు ఉన్నాయన్నారు హత్య జరిగితే ముందస్తు మర్డర్ గా అటెంప్ట్ మర్డర్ గా కేసు నమోదు చేయడం విడ్డూరమన్నారు. హత్య జరిగిందని పసిబిడ్డను చంపారని క్లియర్ గా సభ్య సమాజం గుర్తించినప్పటికీ పోలీసులు గుర్తించలేదన్నారు సీఎం సొంత జిల్లాలో ఈ ఘటన జరిగితే ముఖ్యమంత్రి ఎందుకు మౌనం పాటిస్తున్నారు కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన ప్రజా ప్రభుత్వాన్ని గొప్పలు చెప్పుకుంటున్న ఇదేనా ప్రజా పాలన అంటే ప్రజా పాలన కాదు రాక్షస పాలన అని రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించారు తక్షణమే సీఎం నోరు విప్పాలని డిమాండ్ చేశారు తక్షణమే హత్యా నేరం కింద 103 సెక్షన్ పెట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బచ్చల కూర రవికుమార్. చందు. సాయి. మహేష్. రాము. శివ.శంకర్.అంజి.తదితరులు పాలొగొన్నారు.


# పదవి విరమణ తర్వాత విశ్రాంత జీవితాన్ని ప్రజా సేవకు వినియోగించాలి

## -ఉప్పేర్ నరసింహ సిఐటీయూ జిల్లా అధ్యక్షుడు

**ధరూర్ (ప్రజా జ్యోతీ) ఫిబ్రవరి 27:**

పదవి విరమణ తర్వాత ఉద్యోగులు తమ జీవితాన్ని ప్రజా శ్రేయస్సు కోసం వినియోగించాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ కోరారు శుక్రవారం ధరూర్ మండల కేంద్రంలో పి ఈ టి శ్రీనివాస్ పదవీ విరమణ పదవి విరమణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని ఘనంగ సన్మానించారు.

నరసింహ మాట్లాడుతూ, పదవి విరమణ అనంతరం ప్రతి ఉద్యోగి తమ జీవితాన్ని సమాజ మార్పు కోసం వినియోగించాలని కోరారు సమాజం నేడు అనేక రకాల సవాళ్లను, సమస్యలను ఎదుర్కొంటుందని అటువంటి సమస్యల పరిష్కారంలో పదవి విరమణ చెందిన ఉద్యోగులు ముందుండాలని కోరారు.ప్రపంచ శాంతి పర్యావరణ పరిరక్షణ వాయు కాలుష్యం, నిరక్షరాస్యత,బాల్యవివాహాలు తదితర అంశాలపై పోరాటాలు చేయడం ద్వారా సమాజానికి సేవలు అందించాలని కోరారు తన ఉపాధ్యాయ జీవిత కాలంలో ఎంతోమంది విద్యార్థులని మార్గదర్శకులుగా తీర్చిదిద్ది సమాజ అభివృద్ధికి పిఈటి శ్రీనివాస్ చేసిన సేవలు మరువలేనివని అన్నారు. ఉపాధ్యాయ విద్యతోపాటు వివిధ సామాజిక సేవా కార్యక్రమాల్లో సైతం పాల్గొని ఇతరులకు ఆదర్శప్రాయంగా నిలిచారని అన్నారు.ఉప్పేర్ జడ్.పి.హెచ్.ఎస్ 2004 - 05 బ్యాచ్ పూర్వ విద్యార్థులు తరపున పి ఈటి శ్రీనివాస్ కి వెండి బ్రాస్ లెట్ అందజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఘటన్న, నాయకులు మోష తదితరులు పాల్గొన్నారు.



# న్యాయవాదుల సమస్యలపై ప్రభుత్వం నిర్లక్ష్యం తగదు

## సర్పంచ్ తలసాని కృష్ణారెడ్డి

## ప్రత్యేక రక్షణ చట్టం కోసం న్యాయవాదుల పోరాటం

**కల్వకుర్తి ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి):**

న్యాయవాదుల సమస్యలపై ప్రభుత్వం నిర్లక్ష్యం తగ్గదని సర్పంచ్ తలసాని కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం కల్వకుర్తి పట్టణంలోని కోర్టు ఆవరణలో గత నాలుగు రోజులుగా న్యాయవాదులు రిలే నిరాహార దీక్షలు చేస్తున్నారు. భావాండ్ల మధు తో కలిసి న్యాయవాదులకు నిమ్మరసం ఇచ్చి విరమింప చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ న్యాయ వాదుల పై జరుగుతున్న దాడులు, బెదిరింపులు మరియు అవమానకర సంఘటనలను ఖండిస్తూ రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాదులు ఆందోళనలు ప్రారంభించారు. న్యాయవాదుల గౌరవం, భద్రత పరిరక్షణ కోసం ప్రత్యేక రక్షణ చట్టం అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఇక్కడ న్యాయవాదుల దీక్షను విరమింపజేసే కార్యక్రమంలో పాల్గొనడం నాకు గౌరవంగా భావిస్తున్నాను. సమాజంలో న్యాయవ్యవస్థకు ఎంతో ప్రాముఖ్యత ఉంది. ప్రజలకు న్యాయం అందించడంలో న్యాయవాదుల పాత్ర అమూల్యమైనదని, వారి పై జరుగుతున్న దాడులు, బెదిరింపులు మరియు అవమానకర సంఘటనలు చాలా బాధాకరం న్యాయవాదుల గౌరవం, భద్రత కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత. వారి భద్రత కోసం ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలని చేస్తున్న డిమాండ్ న్యాయమైనదని ప్రభుత్వం ఈ అంశాన్ని గంభీరంగా పరిగణించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.




# అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించిన సర్పంచ్



**కొల్లాపూర్ ఫిబ్రవరి 27 ప్రజా జ్యోతి**

పెంట్లవెల్లి మండల కేంద్రంలో 2, వ అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలిస్తున్న సర్పంచ్ మార్పాకుల చిట్టమ్మ వార్డు మెంబర్ తుపాకుల సురేష్. అంగన్వాడి కేంద్రంలో పిల్లలు తినే భోజనాన్ని పరిశీలించి సర్పంచి వార్డ్ మెంబర్ భోజనం చేశారు. ఇలాగే పిల్లలకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని గర్భిణీ స్త్రీలకు పాలు గుడ్డు సకాలంలో ఇవ్వాలని అంగన్వాడి టీచర్ నాగలక్ష్మికి సర్పంచ్ వివరించారు.కార్యక్రమంలో పిల్లలు. మహిళలు. అంగన్వాడి ఆయా తదితరులు ఉన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ...

## -స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్న జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు




**చిన్నంబావి, ప్రజాజ్యోతి (ఫిబ్రవరి 27):**

చిన్నంబావి మండలం దగడపల్లి గ్రామపంచాయతీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయుల పాత్ర పోషిస్తూ ప్రత్యేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు తరగతి గదుల్లో ఉపాధ్యాయులుగా బోధన చేస్తూ తమ ప్రతిభను ప్రదర్శించడంతో పాఠశాల ప్రాంగణం ఉత్సాహంతో నిండిపోయింది. ప్రతి ఏడాది మాదిరిగానే ఈ ఏడాదీ విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఎంతో ఆనందంగా జరుపుకోవడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోవిందు మాట్లాడుతూ,"విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి బోధించడం ఎంతో ఆనందకరమైన విషయం. మా పాఠశాల విద్యార్థులు మంచి విద్యను అభ్యసించి ఉన్నత చదువులు పూర్తి చేసి మంచి ఉద్యోగాలు సాధించాలని, తద్వారా తల్లిదండ్రుల ఆశలు నెరవేరాలని" ఆకాంక్షించారు.కుటుంబ ఆర్థిక ఇబ్బందుల వల్ల కొంతమంది విద్యార్థులు చదువుల్లో వెనకడుగు వేయవచ్చని పేర్కొంటూ, అయితే పట్టుదలతో చదివితే ప్రతి విద్యార్థి జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని హితవు పలికారు. భవిష్యత్తులో ఉపాధ్యాయులు, ఉత్తమ ఉద్యోగస్తులుగా మారి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లలిత, శ్రీనివాసులు, విద్యాశాఖ అధికారులు లక్ష్మణరావు, రాకేష్, అలాగే హమాద్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉపాధ్యాయుల పాత్రలోకి వచ్చి సహచర విద్యార్థులకు బోధన చేయడం తమకు ఎంతో ఆనందంగా ఉందని విద్యార్థులు తెలిపారు. ఈ కార్యక్రమం పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులందరిలోనూ అపూర్వ ఉత్సాహాన్ని నింపిందని నిర్వాహకులు తెలిపారు.



# కిచెన్ షెడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసిన సర్పంచ్, ఉప సర్పంచ్

## -రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు సహకారంతో రూ.3,40,000 నిధులు మంజూరు

**చిన్నంబావి, ఫిబ్రవరి 27 (ప్రజాజ్యోతి)**

చిన్నంబావి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు శుక్రవారం పెద్ద మారూర్ గ్రామ సర్పంచ్ కేతపాగ జయమ్మ లక్ష్మయ్య ఉపసర్పంచ్ ఎం నరేష్ యాదవ్ వార్డ్ నెంబర్లు కిచెన్ షెడ్డు నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కేతపాగ జయమ్మ లక్ష్మయ్య మాట్లాడుతూ జడ్పీహెచ్ఎస్ స్కూల్ యందు కిచెన్ షెడ్డు లేకపోవడంతో వంట నిర్వాహకులు మరియు విద్యార్థులు పడే ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని కిచెన్ షెడ్ నిర్మించాలని ఆలోచించి. ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి కిచెన్ షెడ్డు నిమిత్తము 3,లక్షల 40 వేల రూపాయలు రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు సహకారంతో రూ.3,40,000 నిధులు మంజూరు ఆ నిధులతో కిచెన్ షెడ్డు నిర్మాణానికి శుక్రవారం భూమి పూజ చేశామని గ్రామ సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్ ఇంచార్జి హెచ్. ఎం. రత్నయ్య, రాములు, మాజీ సింగిల్ విండో చైర్మన్ బగ్గారి నరసింహ రెడ్డి, మాజీ సర్పంచ్ కల్వకోల్ ఉసేనయ్య ప్రాత్రికేయులు శ్రీనివాసులు గ్రామ సర్పంచ్ జయమ్మ లక్ష్మయ్య ఉప సర్పంచ్ ఎం నరేష్ యాదవ్ వార్డ్ నెంబర్లు అనుకలి కిరణ్



అన్నల దాసి పురేందర్ పసుల పురేందర్ భాగ్యలక్ష్మి పి అరుణ లక్ష్మీ దేవమ్మ మాజీ ఎంపిటిసి కె చంద్రయ్య, బాపనపల్లి సుగ్రీవుడు, మూగి మద్దిలేటి,దాసరి వెంకటస్వామి, గడ్డం శివుడు, మేస్త్రి కె శివయ్య, కే వెంకటేశ్వర్లు, పి కురుమయ్య, మల్టీపర్పస్ వర్కర్స్ పి రామకృష్ణ, ప్రసాద్,ఎం ఎల్లయ్య, రాజేశ్వరి, పద్మ, శ్రీనివాసులు, బక్కన్న, తదితరులు పాల్గొన్నారు.

# భక్తుల ఇంటి వద్దకే భద్రాద్రి రామయ్య తలంబ్రాలు

## -డిపో మేనేజర్ యాదయ్య



**నాగర్ కర్నూల్ : ఫిబ్రవరి 27 ప్రజా జ్యోతి**

నాగర్ కర్నూల్ జిల్లాలో భద్రాద్రిసీతారామ స్వామి కళ్యాణ తలంబ్రాలను భక్తుల ఇంటి వద్దకే చేరవేసేందుకు టీజీఎస్ఆర్టిసి లాజిస్టిక్ సేవలు ప్రారంభించినట్లు డిపో మేనేజ్ మేనేజర్ యాదయ్య శుక్రవారం ప్రకటనలో తెలిపారు.ఇందుకు సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించి,ఆసక్తి గల భక్తులు రూపాలు : 151 చెల్లించి మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ రాజు (9154298609) ను సంప్రదించి బుకింగ్ చేసుకోని ఈ చదవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకొని సూచించారు.

# అయిజలో పోలీస్ అవుట్ పోస్ట్ ఏర్పాటు చేయాలి




**ఐజ (ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 27.**

అయిజ మున్సిపాలిటీలో నిరుపయోగంగా ఉన్న పాత పోలీస్ స్టేషన్ భవనాన్ని తిరిగి వినియోగంలోకి తెచ్చి, అక్కడ పోలీస్ అవుట్ పోస్ట్ ఏర్పాటు చేయాలని స్థానిక కాలనీవాసులు కోరారు. ఈ మేరకు శుక్రవారం డీఎస్పీ మొగులయ్యని కలిసి వినతిపత్రం అందజేశారు. పట్టణ విస్తరణ నేపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణకు, ప్రజలకు రక్షణగా ఉండేందుకు ఈ అవుట్ పోస్ట్ ఎంతగానో ఉపయోగపడుతుందని వారు వివరించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన డీఎస్పీ, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# ప్రభుత్వ హాస్పిటల్ వర్కర్లకు 9 నెలల పెండింగ్ జీతాలు చెల్లించాలి

## - కె. కాశీనాథ్ -డివిజన్ కార్యదర్శి, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ, నారాయణపేట

**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి ఫిబ్రవరి 27( ప్రజా జ్యోతి)**

నారాయణపేట జిల్లా కేంద్రానికి చెందిన ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న సుమారు 70 మంది వర్కర్లకు గత తొమ్మిది నెలలుగా జీతాలు చెల్లించకపోవడం అత్యంత అన్యాయమని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది.నారాయణపేట జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి జిల్లా కేంద్రానికి దాదాపు 10 కిలోమీటర్ల దూరంలో అప్పక్‌పల్లి గ్రామంలో ఉంది. అక్కడ విధులు నిర్వహిస్తున్న వర్కర్లు ప్రతిరోజూ ప్రయాణ ఖర్చులు భరించాల్సి వస్తోంది. అయితే నెలల తరబడి జీతాలు రాకపోవడంతో, వారు బస్ ఛార్జీలు కూడా చెల్లించలేని దుస్థితికి చేరుకున్నారు. కుటుంబాలను పోషించడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పిల్లల చదువులు, ఇంటి అద్దెలు, వైద్య ఖర్చులు వంటి ప్రాథమిక అవసరాలు కూడా తీర్చుకోలేని పరిస్థితి నెలకొంది.

రోజూ సమయానికి డ్యూటీకి హాజరు కాకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు చేసే అధికారులు, అదే విధంగా తొమ్మిది నెలలుగా జీతాలు ఇవ్వకపోవడంపై మాత్రం బాధ్యత వహించడం లేదు. ఇది కార్మికుల పట్ల తీవ్రమైన నిర్లక్ష్యాన్ని, అమానవీయ వైఖరిని ప్రతిబింబిస్తోంది.



ప్రభుత్వ ఆసుపత్రిలో పని చేసే ఈ వర్కర్లు ప్రజలకు అవసరమైన వైద్య సేవలు అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. శుభ్రత, భద్రత, సహాయక సేవలు వంటి రంగాల్లో వారు నిరంతరం శ్రమిస్తున్నారు. అలాంటి కార్మికులకు నెలల తరబడి జీతాలు ఇవ్వకపోవడం ప్రజా ఆరోగ్య వ్యవస్థ పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం.

కావున రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని పెండింగ్‌లో ఉన్న తొమ్మిది నెలల జీతాలను వెంటనే మంజూరు చేసి చెల్లించాలి. అలాగే భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితి పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చేపట్టాలి.

ఈ సమస్యపై జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే మరియు జిల్లా మంత్రి వాకిటి శ్రీహరి తక్షణ చర్యలు తీసుకోవాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ డిమాండ్ చేస్తోంది.లేనిపక్షంలో బాధిత వర్కర్లతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నాము.

# వార్డు సభ్యులకు ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేసిన ఎంపీడీవో విజయలక్ష్మి

**కృష్ణ (ప్రజా జ్యోతి) ఫిబ్రవరి/27/2026**

కృష్ణ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 120 మంది వార్డు సభ్యులకు ఈ నెల 23 నుంచి 27వరకు జరిగిన శిక్షణ కార్యక్రమం శుక్రవారం ముగిసింది. పంచాయతీరాజ్ చట్టంలోని 24 అంశాలపై ట్రైనర్లు అవగాహన కల్పించారు. ఎంపీడీవో విజయలక్ష్మి మాట్లాడుతూ గ్రామాల సమగ్రాభివృద్ధికి కృషి చేయాలని వార్డు సభ్యులకు సూచించారు.తమ వార్డులలో ఉన్న మౌలిక వసతులు, విద్యుత్, తాగునీరు,మురుగు కాలువలు, పారిశుద్ధ్యం వంటి సమస్యలను ఎప్పటికప్పుడు సమావేశాలలో చర్చించుకుంటూ సర్పంచ్ దృష్టికి తీసుకువస్తూ పరిష్కారానికి ప్రయత్నించాలన్నారు. గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకోవడానికి గ్రామ పంచాయతీ సమావేశాలలో తగిన సూచనలివ్వాలని పేర్కొన్నారు. భేషజాలకు పోకుండా ప్రజలకు అవసరమైన పనులను చేయడంలో కీలకంగా వ్యవహరించాలని చెప్పారు. ప్రజా సంక్షేమ పథకాలను అర్హులకు అందే విధంగా చూడాలన్నారు. శిక్షణ పొందిన వార్డు సభ్యులకు ట్రైనింగ్ పత్రాలు అందజేశారు.



# డిజిటల్ ప్రొజెక్టర్ ప్రారంభించిన సర్పంచ్ వడ్డేమాన్ బిచన్న

**చిన్నంబావి, (ఫిబ్రవరి 27 (ప్రజాజ్యోతి)**

చిన్నంబావి మండలం కొప్పునూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల డిజిటల్ లిటరసీని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో డిజిటల్ ప్రొజెక్టర్ సహాయంతో బోధనాభ్యాస కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ వడ్డేమాన్ బిచన్న ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ వడ్డేమాన్ చిన్న బిచన్న మాట్లాడుతూ, విద్యార్థులు మంచి చదువులు చదివి తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని, భవిష్యత్తులో మంచి ఉద్యోగాలు సంపాదించి గ్రామానికి గర్వకారణంగా నిలవాలని ఆకాంక్షించారు. చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించి కొప్పునూర్ గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులను ప్రోత్సహించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనుకలి శివరాముడు మాట్లాడుతూ, డిజిటల్ విధానంలో బోధన వల్ల విద్యార్థుల్లో ఆసక్తి, అవగాహనతో పాటు అభ్యాస నైపుణ్యాలు మరింత మెరుగుపడతాయని తెలిపారు. ఉపాధ్యాయులు మధు కూడా డిజిటల్ బోధన విద్యార్థుల నేర్చుకునే సామర్థ్యాన్ని పెంపొందిస్తుందని



పేర్కొన్నారు. పాఠశాలలో ఇలాంటి ఆధునిక విద్యా కార్యక్రమాలు మరింత విస్తృతంగా అమలయ్యేందుకు గ్రామ ప్రజలు, తల్లిదండ్రులు సహకరించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో శ్రీవిద్య, అంగన్వాడీ కార్యకర్త ఖాజాభాను, శ్రీనివాసులు, నాని, తల్లిదండ్రులు కత్తి జానీ, తగరం రాజేశ్వరి, టీడీపీ మండల అధ్యక్షుడు హస్నొద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

డిజిటల్ ప్రొజెక్టర్ ప్రారంభంతో పాఠశాలలో ఆధునిక విద్యా విధానానికి కొత్త ఊపిరి లభించిందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.